జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం


కల్లూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు. చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య


భారీ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకర నారాయణ, వీరాంజనేయులు

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు బుధవారం మండలంలోని కల్లూరులో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, ఆర్టీసీ కడప రీజనల్ చైర్‌పర్సన్ మంజుల, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు,రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి బ్యాలెట్ నమూనా అందజేసి, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలన్నారు. తరిమెల క్రాస్ నుంచి సంజీవ రెడ్డి సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గ్రామాల్లో సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో పేద ప్రజలందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు. టీడీపీ ప్రభుత్వం హయంలో మండలంలోని మిడ్ పెన్నార్ డ్యాం గేట్లకు మర మ్మతు చేసిన పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యేగా జొన్నలగడ్డ పద్మావతి గెలిచిన తరువాత మిడ్ పెన్నార్ డ్యాం గేట్లుకు మరమ్మతు చేసి రైతులకు తాగు, సాగునీరు అందించారన్నారు. గ్రామాల్లోకి టీడీపీ, బీజేపీ, జనసేన తోడేళ్ల గుంపు ఓట్లు అడగడానికి వస్తున్నాయని, ప్రజలు నమ్మి మోస పోవద్దన్నారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ, మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, నాయకులు బృందావన్ రామాంజనేయులు, చీమల రామక్రిష్ణ, కేశవయ్య, మాబు, రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళితుల ద్రోహి చంద్రబాబు


'జగనన్న జెండా దళితులకు అండ' కరపత్రం విడుదల చేస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

గార్లదిన్నె: చంద్రబాబు దళితుల ద్రోహిగా మిగిలిపోతారని, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు, ఆర్టీసీ కడప రీజనల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు.బుధవారం మండల పరిధిలోని కల్లూరులో శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ నిర్వహించిన ప్రచారంలో వారు పాల్గొని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు జగనన్న జెండా- దళితులకు అండ అనే కరపత్రం వీరాంజనేయులు చేతుల మీదుగా విడుదల చేసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకోవాలన్నారు. చంద్ర బాబు పాలనలో ఒక్క దళితుడికైనా ఇళ్లు నిర్మించారా ?అని ప్రశ్నించారు. దళితులను తక్కువ చేసి మాట్లాడిన చంద్రబాబుకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగరాజు, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరాంజనేయులు ప్రచారం

బుక్కరాయసముద్రం: మండలంలోని నీలాంపల్లిలో గురువారం సాయంత్రం 5 గంటలకు వైఎస్సాసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

పుట్లూరు: మండలంలోని ఎ.కొండాపురంలో గురువారం వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గెలిపిస్తే ప్రతి ఇంటికీ తాగునీరు


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి


హాజరైన ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయికులు, కార్యకర్తలు

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఇంటికీ ఉచిత కొళాయి కనెక్షన్ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. పట్టంలోని పోరాట కాలనీ, పాతకోట, టైలర్స్‌కాలనీ, గాంధీనగర్‌లో బుధవారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జేసీ ప్రభాకర్‌రెడ్డి మాదిరి నేను మాటల మనిషిని కాదన్నారు. హామీ ఇస్తే చేయడమేనన్నారు. 40 ఏళ్లుగా బూటకపు మాటలు, దౌర్జన్యాలు. రౌడీయిజంతో తాడిపత్రి ప్రజలను బెదిరించి బతికాడన్నారు. మట్కా, పేకాటతో పాటు అసాంఘింక కార్యకలాపాలతో వచ్చిన డబ్బుతో జీవించాడన్నారు. నేను అలా కాదని, రైతు కుటుంబం నుంచి వచ్చానన్నారు. తాడిపత్రిలో రాజ్యమేలుతున్న అసాంఘిక కార్యకపాల పీచమణిచానన్న కోపంతో వచ్చే అదాయానికి గండి కొట్టానంటూ నాపై జేసీ అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. పాతకోట, పోరాట కాలనీలకు చెందిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు జేసీ డబ్బుకు ఆశపడి అమ్ముడుపోయారన్నారు. మిమ్మల్ని, నన్ను, పార్టీని మోసం చేసిన వారికి ఓటుతో గుణపాఠం చేప్పాలని పిలుపునిచ్చారు. తాడిపత్రి అభివృద్ధికి అడ్డంకిగా మారిన జేసీ కుటుంబాన్ని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. జేసీ మాయ మాటలు నమ్మి 2021లో మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించినందుకు, మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోకుండా, సమస్యలను పరిష్కరించకుండా ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి జేసీ మాటలకు నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని గండి కొట్టేందుకు టీడీపీ కూటమి కుట్రలు పన్నుతోందన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసి సంక్షేమాన్ని పొందాలని ప్రజలను కోరారు.

రోడ్డు షోకు అనూహ్య స్పందన

పట్టణంలోని పోరాటకాలనీ, పాతకోట, టైలర్స్‌కాలనీ, గాంధీనగర్‌లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి రోడ్ షోక్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. వేలాది మంది జెండాలతో రోడ్‌షోక్‌కు హాజరై ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు. ప్రధాన రహదారులు ప్రజలతో నిండిపోయాయి. కిక్కిరిసిన జనాల మధ్య గంటపాటు ఎమ్మెల్యే ప్రసంగం కొనసాగింది. రోడ్‌షోకు ఎక్కువ శాతం మంది ముస్లిం మహిళలు, వృద్ధులు, యువకులు హాజరయ్యారు.

పెద్దారెడ్డిని గెలిపించండి

తాడిపత్రిరూరల్/యాడికి/పెద్దపప్పూరు/పెద్దవడుగూరు: ఎమ్మెల్యే పెద్దారెడ్డి గెలుపు కోసం ఆయన భార్య రమాదేవి, కోడళ్లు సాయి అర్చితారెడ్డి, మౌన అమృతారెడ్డి ప్రచారం ముమ్మరం చేశారు. పట్టణంలోని వడ్లపాలెంలో బుధవారం ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, పెద్దకోడలు, 31వ వార్డులో పెద్దకోడలు సాయి అర్చితారెడ్డి, యల్లనూరు రోడ్డులోని హరిజనవాడలో చిన్న కోడలు మౌనామృతారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి బుధవారం ప్రచారం చేశారు. యాడికి మండలంలో నిర్వహించిన ప్రచారంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నగరూరు సర్పంచు రుక్మాందరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హనుమంతు మాదిగ తదితరులు ప్రచారం చేశారు. అలాగే పెద్దపప్పూరు, పెద్దవడుగూరులో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం చేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని అఖండ మెజారిటీతో గెలుపొందించాలని కోరారు.

వీరాంజనేయులును గెలిపించండి

నార్పల/గార్లదిన్నె/యల్లనూరు/నార్పల: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి కోరారు. బుధవారం ఆయన మండలంలోని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గెలిపించాలని పుల్సలనూతల గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, సర్పంచు మన్నీల సుప్రియ తదితరులు పాల్గొన్నారు. గార్లదిన్నె మండలంలోని కోటంకలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బిరెడ్డి, ఎల్లారెడ్డి, తాతిరెడ్డి, రాజు ప్రచారం చేశారు. అలాగే యల్లనూరు: మండలంలోని తిరుమలాపురంలో సర్పంచ్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పుట్లూరు మండలంలోని చెర్లోపల్లిలో నిర్వహించిన ప్రచారంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మూలి దినేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా వీరాంజనేయులు, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు.